# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 22.09.2025




## బతుకమ్మ సందడి మధ్య చదరంగం పోటీలు

### మహిళలు బాలికల మేధో వికాసానికి చెస్ నెట్వర్క్ ఆహ్వానం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రస్తుత కాలంలో పిల్లలు స్మార్ట్‌ఫోన్లకు యువత మత్తుమందులకు మహిళలు టీవీ సీరియల్స్‌కు బానిసలవుతున్న పరిస్థితి ఆందోళనకరంగా మారింది ఈ అలవాట్ల నుండి దూరంగా మేధోపర వికాసం సాధించడానికి చదరంగం (చెస్) ఒక అద్భుతమైన మార్గమని నిపుణులు పేర్కొంటున్నారు దసరా సెలవులు బతుకమ్మ సంబరాలను పురస్కరించుకుని చెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో హుజురాబాద్ హన్మకొండ సిద్దిపేట ట్రిపుల్ ఐటీ బాసర ప్రాంతాలలో బాలికలు మహిళల కోసం ప్రత్యేకంగా చదరంగం పోటీలు నిర్వహించనున్నారు ఈ పోటీల ద్వారా పాల్గొనే వారికి మెదడుకు వ్యాయామం లభించి ఆలోచనా శక్తి చురుకుదనం పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు సమాజంలో మత్తుల బారిన పడకుండా ఆరోగ్యకరమైన ఆలోచనలతో ముందుకు సాగడానికి చదరంగం వంటి బుద్ధి క్రీడలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు చివరగా"ప్రతి ఇంటిలో చదరంగం సంస్కృతి పెంచుకుందాం పిల్లల భవిష్యత్తును బలపరచుకుందాం" అని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు




## ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్న ఆడపడుచులు

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 21)**

హనుమకొండ జిల్లా భీమదర్పల్లి మండలం ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో తెలుగింటి ఆడపడుచులు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఈవో పూర్ణ చందర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున్న సంతోషంగా వేడుకలుజరుపుకున్నారు ఈ సందర్భంగా తెలుగింటి ఆడపడుచులు మాట్లాడుతూ ఎంగిలిపూల బతుకమ్మ అనేది మా యొక్క తాత అమ్మ వాళ్ళ తరతరాల నుండి సాంప్రదాయకపరంగా వస్తున్న పండగ సంస్కృతి అని సాంప్రదాయాలకు ప్రతికంగా నిలిచే తల్లి బతుకమ్మ పండుగ సందర్భంగా పితృ దేవతలకు పిండ ప్రధానం చేసే రోజు గుర్తు తెచ్చుకుంటూ బతుకమ్మ సంబరాలను అంటే సాంప్రదాయపరంగా తెలుగింటి ఆడపడుచులు తొమ్మిది రోజులలో తొమ్మిది రకాల వంటలతో గంగమ్మ గౌరమ్మ దేవతలకు నైవేద్యం పిండి వంటలు సమర్పించి అమ్మవార్ల ఆశీర్వాదం పొందే విధంగా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు పేత్ర మాసంరోజు జరుపుకుంటామని తెలిపారు బతుకమ్మ పండుగ పర్వదినం కోలాటాల నృత్యాలతో ఆడుకుంటున్న సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతలు వహించిన విద్యుత్ సిబ్బందికి మరియు ఎస్ఐ రాజు మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు



## ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాం!

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం.

### ఆదివారం తననుకల్సిన ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితులకు హామీ

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూ నిర్వాసితులకు తమ పార్టీ అండగా ఉంటుందని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ఆదివారం ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులు హైదరాబాద్‌లోని టిజెఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను కలిసి తమకు అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వారు కోదండరాంకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఆర్ఆర్ఆర్ కొత్త అలైన్‌మెంట్ వల్ల కార్పొరేట్ కంపెనీలు, భూస్వాముల కు లాభం జరుగుతుందని, ఔటర్ రింగు రోడ్‌కు 40 కిలోమీటర్ల దూరం ఉండగా ఇప్పుడు 28 కిలోమీటర్ల దూరంలోనే ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ ఇచ్చారని, చౌటుప్పల్, నారాయణపురం, గట్టుప్పల్, మర్రిగూడ మండలాల రైతులు కోదండరాం దృష్టికి తెచ్చారు. ఈ కొత్త అలైన్‌మెంట్ వల్ల చిన్న సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. వారిని ఉద్దేశించి కోదండరాం మాట్లాడుతూ భూ నిర్వాసితులకు తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

గతంలో అనేక పోరాటాలలో టిజెఎస్ రైతుల పక్షాన పోరాటం చేసిందని గుర్తు చేశారు. రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని విషయాలపై అధ్యయనం చేసి, ఆ భూములు తమకు ఎంత విలువైనవో తెలిపేలా ఒక నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి అందించాలని కోరారు. అందుకు తెలంగాణ జన సమితి సంపూర్ణ సహకారం




అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్, ఆశప్ప, భూ నిర్వాసితుల నాయకులు భీమగాని మహేష్ గౌడ్, పల్లె శేఖర్ రెడ్డి, పల్లె పుష్పారెడ్డి, గుండె మల్లేశం, సుర్వి రాజు, నడికుడిఅంజయ్య,బద్దులవెంకటేష్, వర్ధన్ నాగార్జున, గంట కృష్ణారెడ్డి, గుండె జంగయ్య, గాజుల భగత్, భాస్కర్ రెడ్డి, సుర్కంటి కార్తీక్ రెడ్డి, వడ్డేపల్లి స్వామి, సుర్కంటి శశికళ, చంద్రకళ, పల్లె పుల్లారెడ్డి, కొలను మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పతీక బతుకమ్మ

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరవెల్లి సతీష్ రెడ్డి

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/సెప్టెంబర్ 21**



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరవెల్లి సతీష్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రావులపెంట గ్రామ ప్రజలకు ఆయన బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు.ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ సందర్భంగా పల్లెలు, పట్టణాలు భేదం లేకుండా మహిళలతో పిల్లా పాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

## దొంగరి గంగయ్య పార్ధివదేహానికి నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 21**

వేములపల్లి మండలం అన్నపురేడ్డిగూడెం గ్రామానికి చెందిన దొంగరి గంగయ్య వయస్సు 72 సంవత్సరాలు గత కొంతకాలముగా అనారోగ్యంతో బాదపడుతూ ఈ రోజు ఉదయాన్నే స్వర్గస్తులైనారు.. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మారో మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహ రెడ్డితో కలిసి అన్నపురేడ్డిగుడెం కూ చేరుకొని గంగయ్య పార్ధివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, వేములపల్లి మాజీ సర్పంచ్ చిర్రమల్లయయాదవ్,మజ్జిగపు సుధాకర్ రెడ్డి,మాలి ధర్మపాల్ రెడ్డి, బత్తుల కృష్ణయ్య,చల్లా ఆంజనేయులు,జవ్వాజి వెంకటేశ్వర్లు,కృష్ణా రెడ్డి,రాజేంద్ర, సాధినేని శ్రీనివాస రావు, కుర్ర చైతన్య,లింగంపల్లి చీరంజీవి గంగయ్య కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..



## ప్రధాని మోదీ జీఎస్టీ ప్రకటనపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు

జీఎస్టీ 2.0 పేరిట సంస్కరణలు తెస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన

-గంటల వ్యవధిలోనే తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ

-జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాల ఘనతను మోదీ సొంతం చేసుకుంటున్నారని విమర్శ

-ఈ మార్పులు ఏమాత్రం సరిపోవని, 8 ఏళ్లు ఆలస్యమయ్యాయని ఆరోపణ

-పెట్రోల్, మద్యం, విద్యుత్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలని డిమాండ్

-రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం పొడిగించలేదని కేంద్రంపై మండిపాటు



గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ)లో కీలక సంస్కరణలు చేపడుతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన కొద్ది గంటల్లోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. ప్రకటించిన మార్పులు ఏమాత్రం సరిపోవని, రాజ్యాంగబద్ధమైన జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాల ఘనతను ప్రధాని ఒక్కరే దక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపించింది.ఆదివారం సాయంత్రం ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగించిన అనంతరం కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ విభాగం జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "రాజ్యాంగబద్ధ సంస్థ అయిన జీఎస్టీ కౌన్సిల్ చేసిన సవరణలకు తానే పూర్తి యజమాని అన్నట్లుగా ప్రధాని ఈ రోజు దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు," అని ఆయన పేర్కొన్నారు.జీఎస్టీ అంటే 'వృద్ధిని అణిచివేసే పన్ను' అని తాము ఎప్పటినుంచో చెబుతున్నామని జైరాం రమేశ్ గుర్తుచేశారు. అధిక పన్ను శ్లాబులు, నిత్యావసరాలపై భారీ రేట్లు, పన్ను ఎగవేతలు, సంక్లిష్టమైన నిబంధనలు వంటి సమస్యలతో జీఎస్టీ వ్యవస్థ నిండిపోయిందని ఆయన విమర్శించారు. 2017 జులై నుంచే తాము 'జీఎస్టీ 2.0' తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని, ఈ విషయాన్ని 2024 ఎన్నికల మేనిఫెస్టో 'న్యాయ్ పత్ర'లో కూడా స్పష్టంగా చెప్పామని తెలిపారు.ప్రస్తుత సంస్కరణల్లోనూ అనేక లోపాలున్నాయని జైరాం రమేశ్ ఎత్తిచూపారు. దేశ ఉపాధికి వెన్నెముక అయిన ఎంఎస్ఎంఈలు ఇప్పటికీ విధానపరమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్స్‌టైల్స్, పర్యాటకం, హస్తకళలు, వ్యవసాయ ఇన్‌పుట్స్ వంటి కీలక రంగాల్లోని సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. విద్యుత్, పెట్రోలియం, మద్యం, రియల్ ఎస్టేట్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, రాష్ట్రాలకు జీఎస్టీ పరిహార కాలాన్ని మరో ఐదేళ్లు పొడిగించడంలో కేంద్రం విఫలమైందని, ఇది సహకార సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని దుయ్యబట్టారు."8 ఏళ్లు ఆలస్యంగా తెచ్చిన ఈ మార్పులు నిజంగా ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి జీడీపీ వృద్ధికి దోహదం చేస్తాయో లేదో వేచి చూడాలి" అని జైరాం రమేశ్ అన్నారు. గత ఐదేళ్లలో చైనాతో వాణిజ్య లోటు రెట్టింపు అయి 100 బిలియన్ డాలర్లను దాటిపోయిందని ఆయన గుర్తుచేశారు. నవరాత్రుల సందర్భంగా 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' జరుపుకోవాలన్న ప్రధాని పిలుపు నేపథ్యంలో కాంగ్రెస్ ఈ విమర్శలు చేయడం గమనార్హం.

## అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు.. మేడారంపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశం

మేడారం జాతర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష

గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగవద్దని స్పష్టం

పూజారుల సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు నిర్ణయం

ఈ నెల 23న మేడారం సందర్శించి డిజైన్లు ఖరారు చేయనున్న ముఖ్యమంత్రి

అమ్మవార్ల గద్దెలను యథాతథంగా ఉంచాలని కీలక ఆదేశం

2026 జాతర నాటికి ప్రపంచస్థాయి సదుపాయాల కల్పనే లక్ష్యం

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.అభివృద్ధి ప్రణాళికలనుఖరారు చేసే ముందు క్షేత్రస్థాయిలో సమ్మక్క-సారలమ్మ పూజారులతో చర్చించి, వారి సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా, ఈ నెల 23న తాను స్వయంగా మేడారం సందర్శిస్తానని, మంత్రులు, అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి డిజైన్లను ఖరారు చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు వెంటనే ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు. "పూజారులు కోరినట్లుగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించాలి. అయితే, అమ్మవార్ల గద్దెలను (రాతి రూపాలు) మాత్రం యథాతథంగా, ఎలాంటి మార్పులు చేయకుండా ఉంచాలి," అని ఆయన స్పష్టం చేశారు. మేడారంలో నిర్మించే స్వాగత తోరణాలు, ఇతర కట్టడాలన్నీ గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఆలయ పరిసరాల్లో స్థానిక సంప్రదాయ వృక్షాలను నాటాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వి. వెంకట నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరామ్ నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు. 2026 నాటికి మేడారం జాతరను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా, భక్తులకు ఆధునిక సదుపాయాలతో నిర్వహించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## పెద్ద రామాలయంలో దుర్గామాత నవరాత్రులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి పెదరామాలయంలో మొట్టమొదటిసారి దుర్గామాత ప్రతిష్టా నవరాత్రులు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పగిడిమర్రి రఘు రాములు తెలిపారు .ఆదివారం దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు . సోమవారం ఉదయం అమ్మవారిని ప్రతిష్టించి నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు పూజారి కార్యక్రమంలో పాటు తీర్థ ప్రసాదాల వితరణ సాయంకాలం అమ్మవారి కీర్తనలతో భజనలు నిర్వహిస్తామని నవరాత్రులలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



# బతుకమ్మకు ఊపిరిలూదిన ఘనత ఆ నాయకునిదే!

### సమైక్య పాలనలో చిన్నచూపుకు గురైన తెలంగాణ పూల పండుగ

### తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న సత్యవతి రాథోడ్

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ అస్తిత్వానికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ప్రారంభం అయ్యాయి.తొలి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకను పురస్కరించుకుని, బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకలు, పార్టీకి తెలంగాణ సంస్కృతితో ఉన్న విడదీయరాని బంధాన్ని చాటిచెప్పాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, ఈ రోజు బతుకమ్మ పండుగ ఖండాంతరాలు దాటి ప్రాచుర్యం పొందిందంటే, దానికి ఏకైక కారణం, మన నాయకుడు కేసీఆర్ గారుమాత్రమే మన పూలపండుగకురాష్ట్ర పండుగ హోదా ఇచ్చి, తెలంగాణ ఆత్మగౌరవ పతాకంగా నిలబెట్టిన ఘనత ఆయనదే,అని అన్నారు. బతుకమ్మ పండుగకుఆడబిడ్డలకు చీర సారె పెట్టి వారిని గౌరవించుకోవాలన్న గొప్ప ఆలోచన తెలంగాణ బాపు కేసీఆర్‌కు తప్ప ఇంకెవరికి వచ్చింది?పేద, గొప్ప తేడా లేకుండా ప్రతీ ఆడబిడ్డ కొత్తచీర కట్టుకోవాలని బతుకమ్మ చీరపథకం తెచ్చి, పండుగకు ప్రభుత్వమే పెద్దన్నగా నిలిచింది కేసీఆర్ ప్రభుత్వం. అంతటితో ఆగకుండా,మనసంస్కృతి కి శాశ్వతత్వాన్ని అందించాలని, ప్రతీ చెరువు గట్టున, బతుకమ్మ ఘాట్‌లను నిర్మించి, అక్కడ శాశ్వత బతుకమ్మ విగ్రహాలను నిలిపిన దార్శనికుడు ఆయన. ఈ రోజు చెరువు కట్ట మీద మనం చూస్తున్న బతుకమ్మ ప్రతిమ, మన సంస్కృతికి కేసీఆర్ ఇచ్చిన గౌరవానికి నిలువెత్తు సాక్ష్యం, అని బలంగా చెప్పారు. తెలంగాణ రాకముందు బతుకమ్మ అంటే ఏమిటో బయటి ప్రపంచానికి తెలియదు. కానీ కేసీఆర్ దార్శనికత వల్లే ఇవాళ లండన్, అమెరికాలో సైతం మన ఆడపడుచులు గర్వంగా బతుకమ్మ ఆడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీఅధికారంలో ఉన్నా, లేకున్నా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు మేమే అసలైన వారసులం,రక్షకులం,అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు ఈ వేడుకలు, తెలంగాణ సంస్కృతి తో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న విడదీయరాని



బంధాన్ని, కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజల్లో, ముఖ్యం గా మహిళల్లో ఉన్న అభిమానాన్ని మరోసారి చాటి చెప్పాయని ఆమె అన్నారు.

## ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి

### భూనిర్వాసితుల రాస్తారోకో! మునుగోడు నల్లగొండ రహదారి పై పెద్దసంఖ్యలోపాల్గొన్న నిర్వాసితులు ట్రిబుల్ ఆర్ రాకతో తమ భూములు కోల్పోయినిరాశ్రయులమవుతున్నాం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలంటూ భూ నిర్వాసితులు మునుగోడు నల్లగొండ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం దేవిరెడ్డి బంగ్లా గేటు వద్ద ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు నల్లగొండకు వెళ్లే రహదారిపై ఆదివారం ఉదయం బైఠాయించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ రాకతో తమ భూములు కోల్పోయి నిరాశ్రయులం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడి బతికే తమకు ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారంతో ఏం చేయాలో కూడా తెలియదని వాపోయారు. బహిరంగ మార్కెట్లలో భూముల విలువ కోట్లు పలుకుతుంటే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంతో తాము ఎక్కడ భూములు కొనే పరిస్థితి కూడా లేదని వాపోయారు. ట్రిబుల్ ఆర్ లేకున్నా సంతోషంగా జీవనం గడుపుతామని లేదంటే అలైన్మెంట్ మార్చి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నల్లగొండ వెళ్లే రహదారిపై భూ నిర్వాసితులు ధర్నా చేస్తున్న ప్రదేశానికి చేరుకున్న స్థానిక ఎస్సై జే.జగన్ నేతృత్వంలోని పోలీస్ బృందం వారిని అక్కడనుండి పంపించి వేశారు. ఈ ధర్నాలో ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భాగ్యనగరంలో హెవీ రెయిన్ ఎలర్ట్!

### దంచికొడుతున్న వర్షం

### వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలు జలమయం

### ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులసూచన

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

భాగ్యనగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం నుండి వర్షం దంచికొడుతోంది. ఓయూ, తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో వాన కురుస్తోంది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తోంది.జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్ ప్రాంతాల్లో జల్లులతో కూడిన వాన పడుతోంది. మరోవైపు ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపుల వర్షం కురుస్తోంది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.వర్షానికి లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలులతో కూడిన వాన పడుతుండటంతో భారీ వృక్షాలు నెలకొరిగాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్థంభించిపోవడం తో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు.వాన పడుతుండటం తో జీఎచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ జిల్లాలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రాబోయే మూడు రోజులపాటు భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.



## ఎవరి ఆంక్షలకు భయపడేది లేదు: కవిత

సిద్దిపేట, సెప్టెంబరు 21

మనం తెలంగాణ వాళ్లమని.. ఎవరి ఆంక్షలకు భయపడేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. ఎవరికీ ఈ అడ్డా జాగీరు కాదని చెప్పుకొచ్చారు. ఈ నా జన్మభూమి భవిష్యత్తులో కర్మ భూమి కావచ్చని పేర్కొన్నారు. సిద్దిపేట రావాలంటే కొందరు ఇదేదో ప్రైవేట్ ప్రాపర్టీగా, కేజీఎఫ్ అడ్డాగా భావిస్తున్నారని తెలిపారు. చింతమడక కేసీఆర్‌ను కన్న గడ్డ అని.. ఇక్కడ ఎవరి ఆంక్షలు చెల్లవని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అడ్డా నుంచి కవిత సంచలన కామెంట్స్ చేశారు.ఇవాళ(ఆదివారం) సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. రామాలయం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు బతుకమ్మను తీసుకొచ్చి మైదానంలో ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు కవిత. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు కవిత.తెలంగాణ రాష్ట్రం వస్తుందన్న నమ్మకం ఎవరికీ లేని నాడు గులాబీ జెండాతోపాటు ముందుకు కేసీఆర్ సాగారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి బాటలు వేసింది చింతమడక అని ఉద్ఘాటించారు. ఈ గడ్డ నుంచి ఒక ఉద్యమం పుట్టిందని, దాని నుంచి దేశ చరిత్ర మారిందని నొక్కిచెప్పారు. ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితిలో తాను చింతమడకకి వచ్చానని తెలిపారు. చింతమడక నేర్పిన సంప్రదాయం, ధైర్యంతో తెలంగాణ అంతా తిరిగి బతుకమ్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటానని కవిత ఉద్ఘాటించారు.



## తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరణ చేసి పూజలు నిర్వహించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

### జగన్మాత దుర్గ దేవి వేషధారణలో అలరించిన చిన్నారులు

మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

కీసర మండలం దమ్మాయిగూడలో సాయి సిద్ధార్థ హైస్కూల్ లో శనివారం విద్యార్థులచే బతుకమ్మ మరియు దసరా పండుగ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించిన యాజమాన్యం.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అందరూ సాంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలను ధరించి భక్తిశ్రద్ధలతో రంగు రంగుల పువ్వులతో అందంగా బతుకమ్మలను ముస్తాబు చేసి పూజిస్తూ అందమైన రంగవల్లులను చిత్రీకరించి మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఎంతో ఉత్సాహంగా ఆనందోత్సాహాలతో దాండియా నృత్యాలతో, ఆటపాటలతో మైమరచిపోయి పండగ ఉత్సవాలను జరుపుకున్నారు. అనంతరం విజయదశమి పండగ ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు జగన్మాత దుర్గ దేవి వేషధారణలో అలరించిన చిన్నారులు. కన్నుల పండుగగా ప్రదర్శనలు చేశారు విద్యార్థుల ప్రదర్శనలను కాలనీ వాసులు, విద్యార్థులు, అపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాయి సిద్ధార్థ పాఠశాలలో ఇదేవిధంగా ముందస్తుగా పండుగలను విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణతో పాటు భావితరాలకు మన పండగల యొక్క ప్రాధాన్యతను కూడా తెలియజేయడానికి తమ వంతు ప్రయత్నాలను ప్రతి సంవత్సరం నిర్విరామంగా అమలు చేస్తున్నామని గర్వంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేడు తాండూరులో విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాండూరు, సెప్టెంబర్ 21

తాండూరులో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డి ఈ భానుప్రసాద్ తెలిపారు. సోమవారం మధ్యానం 12:00 గంటల నుంచి 1:00 గంటల వరకు 33KV తూర్మామిడి ఫీడర్ పై మరమ్మతులు ఉన్నందున తాండూరు లోని అన్ని ఏరియాలలో, తాండూర్ మున్సిపాలిటీ లో అన్ని ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు.



## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

### - అమ్మవారిని దర్శించుకున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్.

తాండూరు, సెప్టెంబర్ 21

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్ వెలిసిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఘనంగా పేత్తర అమావాస్య పురస్కరించుకొని ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయంలో అల్లంపల్లి ప్రకాష్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ తల్లి మహా మహిమగల దేవతాన్ని భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే దైవమని అన్నారు. కట్ట మైసమ్మ ఆలయంలో 34 నెలల పాటు ఇక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఆల్లంపల్లి ప్రకాష్ కుటుంబాలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతున్నాను, తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని అలాగే అమ్మవారి ఆలయంలో వైభవంగా నవరాత్రి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రులతో పాటు మహిళలందరూ బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో సింధూ కళాశాల నుండి శ్రీ చైతన్య హై స్కూల్ వరకు అతి త్వరలోనే రోడ్డు ప్రారంభిస్తామని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులపై శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్, నరేష్,సుధాకర్, కూజాల నర్సిములు అంజిలయ్య, పాపయ్య, రమేష్ వెంకటేష్ కిషోర్ నందు నాయక్, జై ప్రకాష్, అల్లంపల్లి శ్రీనివాస్, రాజు, రాము, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రేపు తాండూరులో ఉచిత ఆయుర్వేద శిబిరము

### - పతంజలి యోగ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పటేల్ శివకుమార్, ప్రవీణ్

తాండూరు, సెప్టెంబర్ 21



తాండూరులో ఉచిత ఆయుర్వేద శిబిరము నిర్వహిస్తున్నట్లు పతంజలి యోగ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పటేల్ శివకుమార్,ప్రవీణ్ లు తెలిపారు. అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ఉచిత ఆరోగ్య పరీక్ష లు, మందుల వితరణ చేయుటకు గాను పతంజలి యోగ సమితి ,ఆయుష్ డిపార్ట్మెంట్ ఆర్యవైశ్య సంఘము సహాయముతో మంగళవారం ఆర్యవైశ్య కళ్యాణ మంటపమునందు ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత ఆయుర్వేద శిబిరము నిర్వహించబడుతుంది. ఇందులో డాక్టర్ గణపతి రావు, డాక్టర్ సునీత డాక్టర్ వంశీ ధర్మ గౌడ్ డాక్టర్ బి కమల డాక్టర్ నసీం సుల్తానా డాక్టర్ సుశీల్ కుమార్ డాక్టర్ మౌనిక డాక్టర్ వెంకటేశ్వర్లు లక్ష్మీనారాయణ జోషి పాల్గొంటారని తెలిపారు. ఈ శిబిరంలో తాండూరు ప్రజలు తమ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాల్సిందిగా సలహాలు తీసుకోవాల్సిందిగా శివకుమార్ యోగా గురువు ప్రవీణ్ తెలిపారు.

# జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

### పాలకీడు మండలానికి పదివేల ఎకరాలకు సాగునీరు

### లిఫ్ట్ పూర్తయితే పాలకీడు మండలం సస్యశ్యామల

**నీలగిరి వార్త పాలకీడు**





సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం ,జాన్ పహాడ్ గ్రామంలో కృష్ణా నది పై నిర్మిస్తున్న జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.కృష్ణా నది జలాల పంపకంలో గత పాలకులు పదేళ్ల నిర్లక్ష్యం చేయటంతో కృష్ణా నదిలో 811 టి యమ్ సి లలో ఆంధ్ర కి 512 టి యమ్ సి లు, తెలంగాణాకి 299 టి యమ్ సి లకి వ్రాత పూర్వకంగా,ఒప్పుకున్నారని, కానీ తాము అధికారంలోకి వచ్చాక నదీ పరివాహక ప్రాంతం,ఆయకట్టు, జనాభా ను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులు చేయాలని కోరడం జరిగిందని , దీని ప్రకారం తెలంగాణ కు 70 శాతం జలాలు కేటాయించాలని పోరాడుతున్నామని, ఇప్పటికే ఒకసారి ట్రేబ్యునల్ ముందు వాదనలు వినిపించామని, తిరిగి సోమవారం రాత్రి మరోసారి ఢిల్లీ వెళ్లి తెలంగాణాకు న్యాయం జరిగేలా వాదనలు వినిపిస్తామని మంత్రి తెలిపారు.

తుమ్మడిహట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్ట్ ను నిర్మించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామని,త్వరలో కార్యాచరణ మొదలు పెడతామని తెలిపారు.గత పాలకులు లక్ష కోట్లతో కాళేశ్వరం పేరుతో 3 బ్యారేజ్ లు నిర్మిస్తే మూడేళ్ళకే,కూలిపోయాయని, యన్ డి ఎస్ ఎ నివేదిక ప్రకారం బ్యారేజ్ పునరుద్ధరణ పనులు చేసేందుకు ముందుకు వెళ్తామని మంత్రి వెల్లడించారు.ఈ ప్రాంతం నుండి 6 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, 7 సంవత్సరాలు పార్టీ అధ్యక్షుడిగా ఉన్నానని ,ఈ ప్రాంత ప్రజలు చూయించే ప్రేమానురాగాలకు కృతజ్ఞతగా ఉంటానని, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళల జీవితాలను మెరుగుపడేందుకు 24 గంటలు కృషి చేస్తున్నానని చెప్పారు. తను ఎక్కడ ఉన్నా కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ధిపై ప్రతిరోజు ఒక గంట సమీక్ష నిర్వహించేలా దినచర్య ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా, నాణ్యత పాటిస్తూ పూర్తి చేయాలని మంత్రి కాంట్రాక్టర్ నుఆదేశించారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 302 కోట్ల రూపాయలతో నిర్మించటం జరుగుతున్నదని, దీని ద్వారా అలింగాపురం,రాఘవపురం, బొత్తలపాలెం, కోమటికుంట,మీగడం పాడు తండా, చెరువు తండా, హనుమాయగూడెం,పాలకీడు, సజ్జాపురం, నాగిరెడ్డి గూడెం గ్రామాలలోని 10,000 ఎకరాలకి సాగునీరు ,అలాగే జాన్ పహాడ్ చెరువు కి నీరు అందించటం జరుగుతుందని తెలిపారు.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ లో రైతులకు న్యాయం జరిగేలా పూర్తి చేయాలని ఆర్డీఓ ను ఆదేశించారు.డిసెంబర్ చివరి నాటికి జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసే పదివేల ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఈ యన్ సి రమేష్ బాబు, జిల్లా ఎస్పి నరసింహ, ,ఆర్డివో శ్రీనివాసులు,ఇరిగేషన్ ఎస్ ఈ నాగ భూషణం, డి ఈ సత్యనారాయణ, హరి కిషోర్,ఏఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ బుజ్జి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు బైరెడ్డి జితేందర్ రెడ్డి బెల్లంకొండ నరసింహారావు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ లో ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి , కోదాడ నియోజకవర్గం , సూర్యాపేట జిల్లా ....**

ఘనంగా ప్రారంభమైన ఎంగిలి పువ్వు బతుకమ్మ,. కోదాడ నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో తెలంగాణ పూల పండుగ వేడుకలు ,. వారం రోజుల పాటు జరిగే తీరొక్క పూల బతుకమ్మ వేడుకలు ..... కోదాడ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి, శ్రీ కోదండ రామాలయం లో మహిళా భక్తులు ఎంగిలి పువ్వు బతుకమ్మ లను తయారు చేసుకొని విశేషంగా తరలి వచ్చారు. రామాలయం లో బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో అందరూ మహిళలు, పిల్లలు , పురుషులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు... కోదాడ లో ఉన్న బ్రాహ్మణ భవనంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలు కు బ్రాహ్మణ కుటుంబంలో ఉన్న మహిళలు, కుటుంబ సభ్యులు తో సహా పాల్గొని మొదటి రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు, బంధువులు స్నేహితులు అందరూ కలిసి పాల్గొన్నారు... తదనంతరం ఈ బతుకమ్మ లను నీటి లో నిమజ్జనం చేయడం జరిగింది... కోదాడ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలు, గ్రామాలలో కూడా మహిళలు ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు...



## శరన్నవరాత్రి మహెూత్సవములకు ముస్తాబైన దేవాలయం

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో రేపు అనగా 22 తారీకు నుండి అక్టోబర్ మూడో తారీకు వరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహెూత్సవములు ప్రారంభమవుతాయి సాయంత్రం అమ్మవారు దేవాలయం మాడవీధుల్లో స్వర్ణ రథంపై అమ్మవారి రథయాత్ర నిర్వహిస్తారు నాలుగో తారీఖు అమ్మవారి శోభయాత్ర దేవరకొండ ప్రముఖ వీధుల నుండి ఊరేగింపు ద్వారా భీమనపల్లి చెరువులో అమృత స్నానం చేస్తారు



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు వద్ద ఆడపడుచులకు ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకలకు విచ్చేసిన మహిళలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన మున్సిపల్ కమిషనర్ కు, సిబ్బందికి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీస్ శాఖకు అభినందనలు తెలిపారు.









## యూరియా బస్తా కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన పాతులోతు dassi

### దస్సి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

### మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 21**

అడవిదేవులపల్లి మండలం గోనియా తండ గ్రామపంచాయతీకి చెందిన పాతులోతు దస్సి గత వారం, పది రోజులుగా యూరియా బస్తా కోసం క్యూ లైన్ లో నిలబడి యూరియా దొరకక జరిగిన తోపులాటలో కింద పడిపోయి తొంటి ఎముక ఎరిగి నలగొండలో ఒక ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మొన్న మృతి చెందారు.. కాగా సంఘటన జరిగిన రోజు వారి కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చరవాణిలో సంభాషించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.. ఆదివారం గోనియా తండా గ్రామానికి చేరుకొని పాతులోతు దస్సి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఇకనైనా ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులు పడుతున్న గోసను చూసైనా యూరియా బస్తా కోసం ప్రాణాలు పోతున్న తరుణంలో వెనువెంటనే అందరికీ యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తించారు.. అలాగే దస్సి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి కుటుంబ సభ్యులకు తక్షణమే 5లక్షల ఎక్స్గ్రేషియాను సైతం ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.. తక్షణ ఆర్థిక సహాయం కింద మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు 20 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారులి..వారి వెంట లితాజా మాజీ జడ్పిటిసి కుర్ర సేవియా నాయక్, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, పాతు లోతు స్వామి నాయక్, కుర్ర బీమా నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దస్సి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..



## శ్రీ ఆంజనేయ స్వామి రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో బతుకమ్మ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఖిల్లా బజార్లో గల శ్రీ ఆంజనేయస్వామి రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు అందంగా పేర్చిన బతుకమ్మలతో దేవాలయ వద్దకు చేరుకొని గౌరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ జతకట్టి బతుకమ్మ ఆడారు. తెలంగాణలో పువ్వులను పేర్చి పూజించి గొప్పగా జరుపుకునే పండగ బతుకమ్మ అని కమిటీ నిర్వాహకులు తెలిపారు. మహిళల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు.



## కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా బతకమ్మ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రంగురంగుల పూలను పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం వందలాదిగా మహిళలు బతుకమ్మను ఆడి పాడారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రులు దుర్గామాత శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా మహిళలతో కోలాటాలు భజనలతో కూడిన ఆటపాటలతో పాటు బతుకమ్మ యొక్క ప్రాముఖ్యతను వివరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం పిఎస్టీలు కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## "కొక్కిరేణి మండలపరిషత్ పాథమిక ఉన్నతపాఠశాల, కు15,000/ వేలరూపాయల విలువగల సౌండ్ సిస్టం అందజేసిన"

### - గ్రామపెద్దలు పోటు అశోక్, ప్రశాంతి దంపతులు"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 21**

మునగాల:మండలపరిధిలో కొక్కిరేణి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నతపాఠశాలకు, గ్రామపెద్దలు పోటు అశోక్, వారి సతీమణి ప్రశాంతి దంపతులు పాఠశాలకు అవసరమైన 15 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం (బోట్ బ్లూటూత్ స్పీకర్ )ను బహుకరించడంజరిగింది.ఇది విద్యార్థులకు ప్రార్థనసమయంలో మరియు పాఠశాలలో జరిగే సభలు సమావేశాలు,సాంస్కృతిక మరియు చిల్డ్రన్ ఫెస్టివల్స్ లకు చాలా ఉపయోగ పడుతుంది. మేము అడగగానే స్పందించి సౌండ్ సిస్టంను బహుకరించినందుకు వారికి పాఠశాలతరపున , అమ్మఆదర్శ పాఠశాలకమిటీ తరపున,విద్యార్థులతరపున వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, అమ్మఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ మామిడి ధనలక్ష్మి,సొసైటీ డైరెక్టర్ నిడిగొండ శ%శీ%బయ్య, గ్రామ పెద్దలు ఇంటూరి హుస్సేన్,నందిగామ చిన్నరాములు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 22**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగినది మద్దిరాల మండల పరిధిలోని ముకుందపురం జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు జియా యశ్వంత్ రామకృష్ణ లు కలసి ఆదివారం 30 వేల రూపాయల విలువ గల పరీక్ష సామాగ్రిని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ తాము చదువుకున్న బడికి తమ వంతు సహాయం ఎల్లప్పుడూ అందజేస్తామని వారు అన్నారు పిల్లలు మంచిగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు అనంతరం మండల విద్యాధికారి కాట్ల రవికుమార్ సహాయం చేసిన దాతలకు ఘన సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నగేష్ ఉపాధ్యాయులు లింగయ్య శ్రీనివాస్ రెడ్డి అగన్వాడీ టీచర్ సాహెద మరియు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాఉత్తమఅవార్డు గ్రహీతగురువులను సన్మానించిన విద్యార్థులు

### - గురువుల ఆశీస్సులు తీసుకున్న విద్యార్థులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 21**

మునగాల:ఉత్తమ ఉపాధ్యాయఅవార్డువచ్చిన సందర్భంగా మునగాల మోడల్ స్కూల్ విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన రాజుల లక్ష్మీనారాయణ, పీర్ సాహెబ్,ను మోడల్ స్కూల్ పూర్వవిద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.అనంతరం ఆశీస్సులు తీసుకున్నారు.గురువులు మాట్లాడుతూ,విద్యార్థులునేర్పిన గురువులను మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని సన్మానం చేయటం సంతోషంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమానికి మధు, సంపత్, సందీప్, సందీప్, అనూష, శాలిని, తదితరులు హాజరయ్యారు.



## అమూల్య హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నారంలో ఉచిత మెగా క్యాంప్

### సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ అన్వర్

### దాదాపు 200 మందికి మెడిసిన్ ఉచితంగా అందజేసిన : హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పందిళ్ల పద్మావతి రామ్మూర్తి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 21**

స్ఫూర్తి ఉమెన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమూల్య హాస్పిటల్ వారి సహకారంతో ఆర్.ఎం.పి శివ సమక్షంలో బొర్రాయపాలెంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ క్యాంపు కి దాదాపు 200 మంది కి బిపి షుగర్ చెక్ చేసి వారికి కావాల్సిన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరికి అందుబాటు ధరలో నాణ్యతమైన వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అమూల్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, స్ఫూర్తి ఉమెన్ ఫౌండేషన్ చైర్మన్ పందిళ్ళ పద్మావతి రామ్మూర్తి .డాక్టర్ ఎస్.కె అన్వర్ ఆర్.ఎం.పి శివ పెండం విజయ్ లక్ష్మణ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు




## ఎస్ పి ఆర్ సెమి రెసిడెన్షియల్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన పువ్వుల పండగ బతకమ్మ అని ఎస్ పి ఆర్ సెమీ రెసిడెన్షియల్ స్కూల్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ పొట్టుముత్తు మహేశ్వర్ అన్నారు . బతుకమ్మ ముందస్తు పురస్కరించుకొని శనివారం దేవరకొండ పట్టణంలోని ఎస్.పి.ఆర్ సెమీ రెసిడెన్షియల్ హైస్కూల్లో విద్యార్థినీలు రంగురంగుల పువ్వులను పేర్చి లయబద్ధంగా అడుగులు వేస్తూ బతకమ్మ పాటలతో బతుకమ్మను కొలిచి ఆడారు .ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయినీలు సైతం చిన్నారులతో బతుకమ్మలు ఆడి సరదాగా గడిపారు .వాటి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి నుంచి వచ్చేటువంటి పువ్వులను పూజిస్తూ ఆడే గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ పొట్టుముత్తు మహేశ్వర్ , వైస్ ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయ బృందం చంద్రయ్య, శ్రీను ,పాపయ్య, ఏడుకొండలు, వెంకటయ్య, జోసెఫ్ ,నాగరాజు, కనీజ్ ఫాతిమా , కవిత, అయేషా ఫాతిమా, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ఆరోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం చందంపేట మండలంలోని పోలేపల్లి ఎక్స్ రోడ్లో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచితంగా బీపీ ,షుగర్ ,కంటి, యూరాలజీ , జనరల్ ఫిజీషియన్ ఆర్థోపెడిక్, స్త్రీల వైద్య నిపుణులచే యాసాని రాజ వర్ధన్ రెడ్డి సహకారంతో నిర్వహించి 206 మందికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసి 20 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయడానికి గుర్తించినట్లు దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం మహాభాగ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థలదాత లోకసాని పద్మారెడ్డి ఆర్గానిక్ వారు షాంపు నిర్వహణకు స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ లకుమారపు మల్లయ్య, క్యాంపు చైర్మన్ లయన్ నల్లగాసు సత్యనారాయణ, కో చైర్మన్ లయన్ తిప్పర్తి రుక్మారెడ్డి, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ లయన్ ఎస్. రాము చౌహాన్, లయన్ నీల బుచ్చయ్య, గోవిందు కొండయ్య, నీల రవికుమార్,చిలుకూరి కాశీనాథ్ , ఆప్తమాలిస్టు హరి, లోకసాని పద్మారెడ్డి, అల్లువెల్లి జైపాల్ రెడ్డి, యువ న్యాయవాది జున్నుదయ , కే. లాలయ్య, వినోద్ , శేఖర్, మునిని అంజన్, బొడ్డుపల్లి భీష్మాచారి,డాక్టర్స్ డాక్టర్ ఎన్, రణధీర్ రెడ్డి, డాక్టర్ కె. సిద్ధార్థ, డాక్టర్ పి. అక్షయ, ఫార్మసిస్ట్ ఎన్. సైదులు, సిస్టర్స్ శృతి, కవిత, అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాము ఆయే సందమామ

### ఘనంగా ప్రారంభమైన ఎంగిలిపు బతుకమ్మ...

### మండలంలో అలరించిన తెలంగాణ పూల పండుగ బతుకమ్మ...

### తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న తీరొక్క పూల వేడుక

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: సెప్టెంబర్ 21:**

మునగాల:మహిళలకు ఎంతో ప్రీతికరమైన బతుకమ్మ పండుగ సందర్భంగా ఎంగిలిపు బతుకమ్మ మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను మన తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ఇనుమడింప చేసే బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు బతుకమ్మను అందంగా తీర్చిదిద్దేందుకు మహిళలు భక్తిశ్రద్ధలతో సిద్ధమై తంగేడు పూలు,టేకు పూలు,బంతి చామంతులు వంటి రంగురంగుల పూలను ఉదయం నుండే సమకూర్చుకొని బతుకమ్మలను తయారు చేసుకున్నారు. తొమ్మిది రోజులు కొనసాగనుంది ఇది ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ పూలు బాగా వికసించే కాలంలో జల వనరులు సమృద్ధిగా పొంగిపొర్లే సమయంలో మన తెలంగాణలో ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మహిళలందరూ సాంప్రదాయ బద్ధమైన పట్టుచీరలు కట్టుకొని,చిన్న పిల్లలు లంగా వోని ధరించి తల నిండా పూలు పెట్టుకొని రకరకాల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను తీసుకొని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ముత్యాలమ్మ చెరువు కట్ట వద్దకు చేరుకుని తమ తమ బతుకమ్మలను ఒకే చోట చేర్చి బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా తిరుగుతూ ఆనాటి గ్రామీణ జానపద బతుకమ్మ పాటలకు, అదేవిధంగా నేటి బతుకమ్మల ప్రత్యేక పాటలకు కోలాటాలతో నృత్యం చేస్తూ ఉత్సాహంగా ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాము ఆయే చందమామ... అంటూ పాటలతో ఆడి పాడారు అనంతరం ముత్యాలమ్మ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వయసు వ్యత్యాసం లేకుండా అన్ని వయసుల మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు పలువురు మహిళలను పలకరించగా బతుకమ్మ పండుగ తమకు అత్యంత ఇష్టమైన పండుగని, ప్రతి ఏడు ఈ పండుగ కోసం ఎదురు చూస్తూ ఉంటామని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.... బతుకమ్మ విశిష్టత..హైందవ సాంప్రదాయంలో కళ్యాణం, గృహప్రవేశం, వినాయక చవితి, దీపావళి వ్రతాలు నిర్వహించేటప్పుడు పసుపుతో గౌరీమాతను తయారుచేసి పూజిస్తారు. బతుకమ్మను పేర్చేటప్పుడు కూడా గౌరీమాతను తయారుచేసి బతుకమ్మ పైన ప్రతిష్టిస్తారు. బ్రతికించి, కోరికలు తీర్చే గౌరీమాతను బతుకమ్మగా మహిళలు పూజిస్తారు. పెళ్లి వయసు గల యువతులు మంచి భర్త రావాలని, వివాహమైన స్త్రీలు తన భర్త , పిల్లాపాపలు వందేళ్లు ఆయురారోగ్యాలతో బాగుండాలని, తన పసుపు కుంకుమలు కాపాడాలని బతుకమ్మను పూజించడం ఈ పండుగ విశిష్టత. అలంకరణలో విశిష్టత కనిపిస్తుంది. బతుకమ్మను పేర్చేటప్పుడు రెండు, ఐదు, ఏడు రకాల పూలు వినియోగిస్తారు. ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్తారు. చెరువులో నిమజ్జనం చేసి వివిధ రకాలైన పిండివంటలను ఆరగిస్తారు.



ఒక్కో రోజు.. ఒక్కో రూపం తొలి రోజు ఎంగిలిపూలు, 2వ రోజు అటుకుల, 3వ రోజు ముద్దపప్పు, 4వ రోజు నానే బియ్యం, 5వ రోజు అట్ల, 6వ రోజు అలిగిన, 7వ రోజు వేపకాయల, 8వ రోజు వెన్నముద్దల 9వ రోజు సద్దుల బతుకమ్మ రూపాయలలో బతుకమ్మను పూజిస్తారు.

## పల్లెలకు కొత్త అందాన్ని తీసుకొచ్చే పూల పండుగ బతుకమ్మ

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 22**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ మద్దిరాల మండలంలో కన్నుల పండుగగా బతుకమ్మ సంబరాలు జరుపుకో వడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో ఆదివారం తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఓ చోట చేరి ఆట పాటలతో ఆనందంగా జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక కు ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ పూలు బాగా వికసించే కాలంలో జలవనరులు సమృద్ధిగా పొంగిపొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి భూమితో జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు బొడ్డెమ్మ (మట్టితో చేసిన దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటు చేసి నిమజ్జనం చేస్తారు మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండగ బతుకమ్మ పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే పండుగను ఆడబిడ్డలంతా ఒక దగ్గరికి చేరి పిల్లాపాపలతో కుటుంబ సభ్యులంతా ఆనందోత్సవాల మధ్య ఆటపాటలతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు

**అంతరించిపోతున్న తంగేడు పూలు**

తంగేడు పూలు తెలంగాణ రాష్ట్ర పుష్పం ఇది బంగారు రంగులో గుత్తులు గుత్తులుగా ఉంటాయి బతుకమ్మ పండుగలో ఈ పువ్వులను ప్రత్యేకంగా ఉపయోగిస్తారు తొలకరి వానల అనంతరం చిగురించి బంగారు రంగులో పూసే పూలు చాలా అందంగా ఉంటాయి కనుక నర్సరీల ద్వారా తంగేడు మొక్కలను పెంచుటకు గాను సంబంధిత అధికారులు చొరవ చూపాలని తెలంగాణ ఆడపడుచులు వైభవోపేతంగా నిర్వహిస్తూ వస్తున్న బతుకమ్మ పండుగకు తంగేడు పూలు ప్రధానంగా ఉపయోగిస్తారు కానీ నేడు అట్టి తంగేడు పూల మొక్కలు తక్కువగా ఉన్నందున తంగేడు పువ్వుల కొరత ఏర్పడినది తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే తంగేడు పూలు ఎక్కడా దొరకని పరిస్థితి ఉంది కనుక ఇది గమనించి ప్రభుత్వం వెంటనే నర్సరీల ద్వారా తంగేడు మొక్కలను పెంచి రహదారుల వెంట అట్టి మొక్కలు నాటించి బతుకమ్మ పండుగల సందర్భంగా ఆడపడుచులకు తంగేడు పువ్వు కానుక ఇవ్వాలని కోరుచున్నారు.



## తెలంగాణరాష్ట్రసంస్కృతికి" సాంప్రదాయానికి" పెద్దపీట బతుకమ్మ పండుగ"

### మాకుటుంబంగత 45 సంవత్సరాలుగా బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహిస్తున్నాము

### సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 21**



మునగాల:తెలంగాణరాష్ట్ర సంస్కృతికి సాంప్రదాయానికి పెద్దపీట బతుకమ్మ పండుగని మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందినసామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు.ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, తమగ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా.బతుకమ్మ పండుగ నిర్వహిస్తున్నారు అని. అలాగే. తమకుటుంబం నలబై అయిదు సంవత్సరాలుగా. క్రమం తప్పకుండా ఈబతుకమ్మపండుగ కార్యక్రమంలో పాల్గొంటున్నామని, అలాగే,తమఇంటి ఆడపడుచులు. వివాహాలు అయి తమఅత్తారింటికి వెళ్లినాఎక్కడ ఉన్నా,క్రమంతప్పకుండానాటి నుంచి నేటివరకు,తమపుట్టిన ఊరుఅయిన నరసింహాపురం గ్రామంలో,నిర్వహించే బతుకమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొనడం. ఆనవాయితీగా వస్తోంది అని అలాగే ఈసంవత్సరంకూడా ఈకార్యక్రమంలో పాల్గొనడంజరిగింది. అని.గతంలో కొన్ని సామాజిక వర్గాలవారే ఈకార్యక్రమంలో పాల్గొనే వారని.తెలంగాణరాష్ట్ర ఆవిర్భావం తర్వాత అన్ని కులాల వారు కూడా,ఈకార్యక్రమంలో పాల్గొని.మరింత సంబరాలు జరుపుతున్నారుఅని.గ్రామంలోని మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామం లో శ్రీ కోదండరామ స్వామికళ్యాణ మండపం ప్రాంగణంలో కోలాహలంగా,సాంప్రదాయ పద్ధతిలో భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ బతుకమ్మ విశిష్టత నేటి తరం యువతులకు కొత్త గా వచ్చిన కోడళ్లకు తెలుపుతూ, నేడు మొదటి రోజు అయిన ఎంగిలి పువ్వు బతుకమ్మ,నుతయారు చేసి.మిగిలినవారికి ఆదర్శంగా నిలవడం సంతోషమని ఈకార్యక్రమంలో సత్యనారాయణ కుటుంబసభ్యులు వేమూరి రమాదేవి,సోదరీమణులు కన్మంత వెంకటకుమారి,దాములూరి క్రిష్ణకుమారి,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

### - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం మహాలయ పక్ష అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్నేహితులంతా కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. మహాలయ పక్ష అమావాస్య రోజున చేసే అన్నదానం వలన పితృ దేవతలు సంతోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ఈగ దయాకర్, రవ్వ కేశవరెడ్డి, గుండా వెంకన్న, గోపారపు రాజు, బొల్లం సురేష్, చందా రాజశేఖర్, నెమిలిపురి నరేందర్, చిత్తలూరి శ్రీధర్ రావు, కర్నాటి వంశీ, గుడిపాటి రమేష్, నరేంద్రుని విద్యాసాగర్, బెలిదే అంజయ్య, గోరెంట్ల సంపత్, పబ్బా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవములకు అంకురార్పణం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేటి నుండి వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా భక్తి ప్రపత్తులతో జరుపబడే శ్రీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవములకు ఆదివారం రోజున అంకురార్పణ జరిగినది. ఈ రోజు ఉదయం అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట జగత్ప్రసూతికా అలంకారం జరిపి భక్తులకు అమ్మవారి హరిద్రా దర్శనాన్ని జరిపారు. భక్తులు సమర్పించిన 27 కిలోల స్వచ్ఛమైన హరిద్రా (పసుపు) చూర్ణంతో అమ్మవారికి హరిద్రాభిషేకం నిర్వహించారు. అతంకుముందు పూజారులు వైదికమైన క్రతువు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం జరిపి హరిద్రామయమైన అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పించారు. మధ్యాహ్నం వరకు భక్తులందరూ దర్శించుకునే విధంగా అవకాశం కల్పించారు. అనంతరం అంకురార్పణ జరిగినది. పసుపుమయమై ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులు ఈ రోజు తమకు కలిగిన ఆనందానుభూతిని మాటల్లో వర్ణించలేమని తెలిపారు. జగత్ప్రసూతికా అలంకారం హరిద్రా దర్శనం నేపథ్యాన్ని శ్రీ భద్రకాళి శేషు భక్తులకు వివరిస్తూ సర్వస్యాద్యా మహాలక్ష్మీ స్త్రిగుణా పరమేశ్వరీ లక్ష్మా లక్ష్యాస్వరూపా సా న్యాప్య కృత్స్నం వ్యవస్థితా కార్యప్రపంచమునకన్నా అవతారములన్నిటికన్ననూ ప్రారంభమున వున్నది మహాలక్ష్మియే. ఆమె నుండియే మహాకాళి, మహాసరస్వతీ, దేవతలు ఆవిర్భవించగా ఈ త్రిశక్తులు మూడు మిధునములను సృష్టించారు. వీళ్ళు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర దంపతులు, వీరు సృష్టి, స్థితి, సంహార కారకులు, ఈ జగత్తంతా వీరి నుండి ఉత్పన్నమై పెంచబడి, రక్షింపబడి లయింపబడుచున్నది. క్రమక్రమముగా సమస్త బ్రహ్మాండము వీరి నుండియే ఆవిర్భవించింది. అనగా జగన్మాత మహాలక్ష్మి నుండియే సమస్త బ్రహ్మాండము ఆవిర్భవించినది. కావుననే రేపటి నుండి జరుపబడే దుర్గా శరన్నవరాత్రులకు ముందు రోజయిన అమావాస్యనాడు శృంగేరీ శారదాపీఠంలో అమ్మవారికి జగత్ప్రసూతికా అలంకారమని పసుపుతో జరుపుతారు. అంటే అమ్మవారు ఈ జగత్తును ప్రసవించినది అని అర్థం. ప్రసవానంతరం స్త్రీకి పసుపు ముద్ద లేపనం జరిపి స్నానం జరువుతారు. దానికి ప్రతీకగా అమ్మవారికి హరిద్రా లేపనం చేసి భక్తులు దర్శించిన పిమ్మట అభిషేకం జరుపడం అని శేషు తెలిపారు.



అమావాస్య తిథికి అధిదేవతలు పితరులు. ఏ శుభకార్యాన్ని జరుపడానికి ముందుగా నాందీ సమారాధన అని జరుపుతారు. దాన్నే నాంది పలకడం అని అంటారు. దేవయజనానికి ముందుగా సవ్యంగా పితృయజ్ఞాన్ని జరుపడమే నాందీ. దేవతలకిచ్చు హవ్య స్వరూపము పితృదేవతలకిచ్చు కవ్య స్వరూపము ఆ జగన్మాతయే. అనగా పితృదేవతలు అధిదేవతలైన అమావాస్య తిథికి కూడా అధిదేవత స్వధా రూపమైన ఆ జగన్మాతయే. కనుక ఈ రోజును జ ఆరాధించడం వల్ల పితృశాపాలు తొలగిపోయి పితృదేవతల అనుగ్రహం కూడా లభిస్తుంది. కావుననే భాద్రపద బ? అమావాస్య రోజున అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శిస్తారు. ఈ రోజు పసుపుతో అలంకరింపబడిన అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఒక అనిర్వచనీయమైన అనందానుభూతిని పొందారు. అనంతరం వాస్తు యాగం, పర్యగ్నికరణం జరుపబడి సాయంకాలం అంకురార్పణ జరుపబడినది. రేపు ఉదయం గం? 4-00లకు అమ్మవారికి పూర్ణాభిషేకంతో విశ్వావసు నామ సంవత్సర దేవీశరన్నవరాత్రులు ఆలయంలో ప్రారంభమైతాయి.

# ఓరుగల్లులో వైభవంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తీరక్క పువ్వులను అందంగా పేర్చి మధ్యలో గౌరమ్మ నుంచి ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ వేడుకలు ఈసారి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ బతుకమ్మ మాకు బంగారు బతుకులు ఇవ్వమ్మా అంటూ మహిళలు ఆడుతూ పాడుతూ అమ్మవారిని వేడుకోవడం కనిపించింది. ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాము ఆయ చందమామ అంటూ లయబద్ధంగా మహిళలు వాడుకోవడం కనిపించింది రామ రామ ఉయ్యాలో రాముని శ్రీ రామ ఉయ్యాలో అంటూ ఉయ్యాల పాటలు పాడుతూ ఎంతో ఆనందంగా మహిళలు తమ బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం ఎంతో సందడి చేసింది వరంగల్ నగరంలోని రంగసాయిపేట ఉరుసు కరిమాబాదు కిలా వరంగల్ శ్రీ భద్రకాళి దేవాలయ ప్రాంతం శివనగర్ కాశిబుగ్గ కిలా వరంగల్ గిర్మాజిపేట మట్టవాడ రంగంపేట హనుమకొండ శ్రీ వైష్ స్తంభాల దేవాలయ ప్రాంతము కాజీపేట బాలసముద్రం మొదలైన ప్రాంతాల్లోని దేవాలయాల ప్రాంగణాల వద్ద మహిళలు బతుకమ్మలతో వచ్చి తమ భక్తి పాటలతో భజనలతో కోలాటాలతో అలరించారు. తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగ విశిష్టతను మరోసారి తెలియజేశారు బతుకమ్మలతో వచ్చిన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా శాఖల సిబ్బంది ఏర్పాట్లు చేయడంతో పాటు పోలీసులు భద్రతా ఏర్పాట్లను చేశారు కొన్ని స్వచ్ఛంద సంస్థలు మహిళలకు తాగునీరు మజ్జిగ మొదలైన పానీయాలను అందించారు.



# 21వ డివిజన్లో వైభవంగా బతుకమ్మ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్వర్ణ భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21వ డివిజన్ తారకరామ వీధిలో ఈ రోజు బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగింది. వెలుగు స్లామ్ అధ్యక్షురాలు ఆకేన వసంత, గోరంట్ల లక్ష్మి, రాని, భవాణి, చందన, వరలక్ష్మి, గాజర్ల ఉషారాణి, శ్రీలత, కావ్య, భారతి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకెన వెంకటేశ్వర్లు, అధ్యక్షులు ఆకేనా రవి, ప్రధాన కార్యదర్శి గాదే బిక్షపతి, ఆకేన కిరణ్, కోశాధికారి గోరంటల రాజేష్, సభ్యులు సర్వ సుధాకర్, లింగ బత్తిని రాము, బండారి నరేష్, గుర్రము రవి నిర్వహించడం జరిగింది.



# అమావాస్య రోజున పితృ దేవతలకు దాన ధర్మాలు చేస్తే వంశాభివృద్ధి

- దాస్యం. రంగనాథ స్వామి,జ్యోతిష్య ఆర్చక పురోహితులు

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

ఆదివారం స్థానిక గురిజాల గ్రామం నర్సంపేట. మండలం లో పెత్ర అమావాస్య మహాలయ అమావాస్య రోజున ఉదయం నుండి గురిజాలలో ప్రజలు మరణించిన వారి పితృ దేవతలకు తర్పనాలు వారి జ్ఞాపకార్థం మహాలయ అమావాస్య ఆదివారం రోజున విశేషంగా పూజాధికాలు బియ్యం కూర గాయాలు సాహిత్యము అర్చక పురోహితులకు అందజేసినారు ఈ సందర్భంగా అర్చకులు దాస్యం రంగనాథ స్వామి మాట్లాడుతు ఈ రోజున గతించిన వారు వారి గృహానికి ఈషాన్య దిక్కు గా వచ్చి వారి సంతనాన్ని చూస్తారని, ఆకలితో ఉంటారని అందుకే ప్రతి ఏడు మహాలయ అమావాస్య పెద్దలకు బియ్యం ఇవ్వడం అనేది ఆచారము, అది వారికి ఆహారంగా స్వీకరించి దీవిస్తారణి ప్రజలకు పితృ దీవెనలు పరిపూర్ణంగా ఉంటాయాని చెప్పి మహా ఆశీర్వాదం చేశారు.



# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేటలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

వర్ధంతిలో పాల్గొన్న వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న పిలుపు మేరకు పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు గౌడ్ ల ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని అంగడి సెంటర్ దగ్గర సెంట్రల్ బ్యాంక్ ముందు మహాత్మా జ్యోతి భా పూలే ప్రాంగణం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి బీసీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి కురిమిల్ల రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, మండల నాయకులు, ఎలకంటి విజయ్ కుమార్, నూనె రంజిత్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు గౌడ్, పట్టణ కార్యదర్శిలు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక, నాయకులు చెన్నూరి స్వామి, చెన్నూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# సమర్ధవంతంగా స్యాండ్ బజార్ల ద్వారా ఇసుక సరఫర

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

5 స్యాండ్ బజార్ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరా

పుష్కలంగా ఇసుక

ఇందిరమ్మ ఇళ్లకు 1,100/- కే మెట్రిక్ టన్ను

మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ

స్యాండ్ బజార్ లలో ఇసుక లభ్యతపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-21:



జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగినంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్థవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర, కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మం లలో స్యాండ్ బజార్లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్ లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/- లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు. కూసుమంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో ఇప్పటి వరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిర లో 1164 మెట్రిక్ టన్నులు, కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు, ఖమ్మం లో 1500 మెట్రిక్ టన్నులు, సత్తుపల్లి స్యాండ్ బజార్లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకుండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

నగర మేయర్ గుండు సుధారాణి

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల సమర్పించిన మేయర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. ఆదివారం దివంగత మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వరంగల్ కొత్తవాడ ప్రాంతం లో గల బాపూజీ నిలువెత్తు విగ్రహానికి స్థానిక పద్మశాలి సంఘ నేతలతో కలిసి ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహానికి మేయర్ పూల మాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కేవలం పద్మశాలి కులస్తులే కాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణ ప్రాయం గా త్యజించారని రాష్ట్ర సాధన కోసం 90 సం.మలి వయసులో దేశ రాజధాని ఢిల్లీ లో ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా ఆమరణ దీక్ష చేశారని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన మహనీయుడు బాపూజీ అని మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ గుండేటి నరేందర్ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడేపు రవీందర్ కుసుమ సతీష్ ఎలుగం సత్యనారాయణ బాసాని శ్రీనివాస్ ఎలుగం చిన్న కొమురయ్య చిప్ప వెంకటేశ్వర్లు శామంతుల శ్రీనివాస్ గోరంటాల రాజు గుండు కామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు కలెక్టరేట్ లో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-21:



తొమ్మిది రోజుల పాటు సాగే ఆటపాటల పండుగ ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది. కలెక్టరేట్ లో మహిళలు, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు అందరూ కలిసి బతుకమ్మ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరికి చేర్చి, ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని, బంధాలను, అనుబంధాలను గుర్తుచేస్తూ, ప్రకృతి ని ఆరాధిస్తూ జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న, సీడీపీవో లు, కలెక్టరేట్ మహిళా అధికారులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బతుకమ్మను పేర్చిన విదేశీవనితలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ కొత్తవాడకు వచ్చిన అమెరికా దేశ పర్యాటక మహిళలు తెలంగాణ సంప్రదాయాలు బతుకమ్మ పండుగ విశిష్టత కార్యక్రమంలో పాల్గొని మరి తెలుసుకున్న విదేశీ మహిళలు ఎంగిలి పూల బతుకమ్మ స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చిన అమెరికా పర్యాటకులు ఇమిలి, అన్నా, జాక్, రిచర్డ్, తదితరులు ఉన్నారు.



# కాళోజి కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలను ప్రారంభించిన

## మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో హన్మకొండ లోని కాళోజీ కళా క్షేత్రం లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఉమ్మడి ,వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గార్లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా ఈ నాటకోత్సవాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సిపి సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ వాజ్ పాయి, సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆచార్య ఆలేఖ్య పుంజాల, ప్రజాప్రతినిధులు, అధికారులు కవులు, కళాకారులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆచార్య ఆలేఖ్య పుంజాల బృందంచే ప్రదర్శించిన చాకలి ఐలమ్మ నాటకం గాఢమైన అభినందనలతో ముగిసింది. చరిత్రలో సమూలంగా మారిపోయిన ఓ మహిళా యోధురాలి గాధను, నేటి ప్రేక్షకులకు సజీవంగా, ఉదాత్తంగా అందించగలిగిన నాట్య ప్రదర్శన. ఈ నాటకంలో ఐలమ్మ వ్యతిరేకత, వ్యథ, పోరాటస్ఫూర్తి అన్నీ శక్తివంతంగా ఆవిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ భూసంస్కరణ చరిత్రలో ఒక అధ్యాయంగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆధునిక రంగస్థలంపై నాట్యరూపంలో తీసుకురావడం ఆచార్య ఆలేఖ్య పుంజాల బృందం గొప్ప నాటకసాహసమే అని చెప్పాలి. నాటకం ద్వారా చాకలి వర్గానికి చెందిన ఒక సాధారణ మహిళ పల్లె పాలకుల అక్రమాలకు, జమీందారి వ్యహారాలకు, శోషణకు వ్యతిరేకంగా ఎలా





నిలదీసిందో ప్రబలంగా ప్రదర్శించడం జరిగింది. నాటకం ముగిసిన వెంటనే చప్పట్లు హర్షధ్వనులతో ప్రేక్షకులు స్పందించారు.

నేటి తరం యువతకు చాకలి ఐలమ్మ వంటి విప్లవ మహిళల గురించి తెలియజేసే ప్రయత్నానికి విశేష ప్రశంసలు లభించాయి. అనంతరం ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ఆలేఖ్య బృంద సభ్యులకు శాలువలతో సత్కరించారు.

# 21వ డివిజన్లో వైభవంగా బతుకమ్మ వేడుకలు పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ ఎండి. ఫురాన్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం వరంగల్ హాస్పిటల్ బ్యాక్ సైడ్ వినాయక గుడి బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న 21 వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ పురా?న్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

**ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి.**

**మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి.**

**వరంగల్లో బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పకృతిలో లభించే అనేక రకాల పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు రాత్రి వరంగల్ లో తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభం అయింది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పై రూపొందించిన నృత్య నాటకాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క,





కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.




దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని సీపీ తెలిపారు..

# 27 వ డివిజన్లో వైభవంగా బతుకమ్మ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

27వ డివిజన్.గోవిందరాజుల గుట్ట క్రింద శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలలో ఆటపాటలతో ఆలయ ప్రాంగణంలో విద్యుత్ కాంతుల మధ్యల బతుకమ్మ ఆడుతున్న మహిళా మణులు వారికి తగిన సౌకర్యం కల్పించి స్వయంగా ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్.



# అంగుళం కూడా వదులుకోము.. ట్రంప్‌కు తేల్చి చెప్పిన తాలిబన్

బాగ్రామ్ వాయుసేన స్థావరాన్ని అమెరికాకు ఇచ్చేదే లేదని అఫ్ఘానిస్థాన్ స్పష్టం చేసింది. అఫ్ఘాన్ భూభాగంలో అంగుళం స్థలంపై కూడా డీల్ సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఇంటర్నెట్ డెస్క్: బాగ్రామ్ వైమానిక స్థావరాన్ని తిరిగిచ్చేయాలంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు తాలిబన్లు గట్టిగా బదులిచ్చారు. అఫ్ఘాన్ భూభాగంలో అంగుళం కూడా ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. రాజధాని కాబుల్‌కు ఉత్తరాన బాగ్రామ్ వాయుసేన స్థావరం ఉంది. యావత్ దేశంలో ఇదే అతిపెద్ద వాయుసేన స్థావరం. అమెరికా మిలిటరీ దాదాపు 20 ఏళ్ల పాటు ఇక్కడి నుంచే తన కార్యకలాపాలు నిర్వహించింది. అఫ్ఘానిస్థాన్ తాలిబన్‌ల వశమయ్యాక అమెరికా సేనలు బాగ్రామ్ విడిచిపెట్టి స్వదేశానికి పయనమయ్యాయి ట్రంప్ కామెంట్స్‌పై ఇటీవల అఫ్ఘానిస్థాన్ రక్షణ శాఖ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఫసీహుద్దీన్ ఫిత్రత్ స్పందించారు. ఏదోక రాజకీయ డీల్ ద్వారా ఈ స్థావరాన్ని కొందరు మళ్లీ దక్కించుకోవాలని చూస్తున్నట్టు తెలిపారు. చర్చలు కూడా జరుపుతున్నామని వాళ్లు చెప్పుకుంటున్నట్టు తెలిపారు. అయితే, అఫ్ఘాన్ భూభాగానికి చెందిన ఒక అంగుళం నేలపైనా ఎలాంటి డీల్ కుదరదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం కూడా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమ స్వాతంత్ర్యానికి, ప్రాదేశిక సమగ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తామని పేర్కొంది

బాగ్రామ్ స్థావరాన్ని అమెరికా వదులుకున్నందుకు ట్రంప్ చాలా కాలంగా బైడెన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే ఉన్నారు. చైనాకు సమీపంలో ఉన్న ఈ వాయుసేన స్థావరాన్ని కోల్పోవడం అమెరికాకు నష్టమని అన్నారు. ఇక గురువారం బ్రిటన్ పర్యటన సందర్భంగా ట్రంప్ బాగ్రామ్ ఎయిర్ బేస్ అంశాన్ని ప్రస్తావించారు. ఈ బేస్‌ను నిర్మించిన అమెరికాకు మళ్లీ దాన్ని తిరిగి అప్పగించాలని అన్నారు. 2021లో అఫ్ఘానిస్థాన్ తాలిబాన్‌ల హస్తగతమైన నేపథ్యంలో అమెరికా సేనలు బాగ్రామ్ ఎయిర్‌బేస్‌ను వీడాయి. అమెరికా హయాంలో ఈ వైమానిక స్థావరం అనేక ప్రత్యేకతలను సొంతం చేసుకుంది. 2010లో అఫ్ఘానిస్థాన్‌పై అమెరికా పట్టు ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు ఈ స్థావరంలో చిన్న టౌన్ వలె సకల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. బర్గర్ కింగ్స్ కూడా ఇక్కడ ఓ స్టాల్‌ను తెరిచింది



# రైతులకు యూరియా కొరతా రాకుండా చర్యలు చేపట్టాలీ

## - పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వ్యవసాయ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గంలోని రైతులకు యూరియా కొరత తలెత్తకుండా చూడాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా డిమాండ్ కు అనుగుణంగా సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. టోకెన్ పద్ధతిలో స్టాక్ ను బట్టి రైతులకు యూరియా బస్తాలు అందించాలని,ఇప్పటికే మనకు రావాల్సిన కోట వచ్చిందని, రైతులకు అవసరమైన యూరియా సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు. కొందరు నాయకులు రాజకీయ లబ్ధికోసం యూరియా పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

# భవానీదేవీ(భువనేశ్వరి) శరన్నవరాత్రలి ఉత్సవములు

నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి....




కామారెడ్డి పట్టణ కేంద్రంలో పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో పురోహితులు గంగవరపు ఆంజనేయ శర్మ ఆశీస్సులతో ధార్మిక,ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి తెలంగాణ వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన అమ్మలగన్నమాయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతి స్వరూపిణీ శ్రీ భవానీ (భువనేశ్వరి) అమ్మవారి శరన్నవరాత్ర ఉత్సవములు రేపటి నుండి అనగా తేది :22-09-2025 సోమవారము నుండి తేది:02-10-2025 గురువారము వరకు వైభవముగా జరుగును. కావున భక్తమహాశయులు తమ సకుటుంబ సపరివార సమేతముగా శ్రీ భవానీ అమ్మవారినిదర్శించి అనుగ్రహాశీస్సులు పొందగలరు.యజ్ఞం సంపత్కుమార శర్మ(ప్రధానార్చకులు) ఆలయ కమిటి : 1సుతారి అంజయ్య (అధ్యక్షులు) సెల్: 94419544942. బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)సెల్: 99510531813. బెల్దె విశ్వనాథం (కోశాధికారి)సెల్:9848149611మరియు కార్యవర్గ సభ్యులు శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ (శివపురము), కామారెడ్డి (జిల్లా %డ% మం),తెలంగాణ.

# దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ సేవాతత్పరులు ఎర్రం విజయ్ గుప్తా

నీలగిరి వార్త

ప్రముఖ సేవ తత్పరులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన యువ నాయకుడు ఎర్రం విజయ్ గుప్తా దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలంగాణ ప్రజలకు తెలియజేశారు. పరంజ్యోతి అమ్మవారి దివ్య ఆశీస్సులతో అందరు సుఖశాంతులతో ముందుకు సాగాలని తెలియజేశారు.

# ఘనంగా ప్రారంభమైన ఎంగిలి పూల బతుకమ్మ ఉత్సవాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో ఘనంగా ప్రారంభమైన ఎంగిలి పూల బతుకమ్మ ఉత్సవాలు ఎంతో పవిత్రంగా ఆడపడుచులు జరుపుకునే పండుగ పూలనే పూజంచే సంప్రదాయం తెలంగాణా లో రాష్ట్రం మొత్తం లో పెద్ద పండగ చిన్న పిల్లలు నుండి పెద్ద వాళ్ళు కూడ కొత్త బట్టలు ధరించి ఎంతో సంప్రదాయం తో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభించి 9 రోజులు జరుపుకుంటారు వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం రోజు ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించిన వేములవాడ పట్టణ మహిళలు పిల్లలు ఉత్సాహంగా ఎంతో సంతోషంగా జరుపుకున్నారు తెలంగాణా వ్యాప్తంగా 9 రోజులు జరుపుకుంటే వేములవాడ లో మాత్రం 7 రోజులు లో పెద్ద సద్దుల బతుకమ్మ నిర్వహించుకోవడం జరుగుతుంది వేములవాడ మూలవాగులో ఎంగిలిపూల బతుకమ్మ సందడి వేములవాడ పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మహిళలు భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చారు. ప్రధాన కూడలిలో బతుకమ్మలను చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ చిన్న పెద్ద ఉత్సాహంగా ఆడి పాడారు. అనంతరం మూల వాగు లో బతుకమ్మను నిమజ్జనం చేసి వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్న వేములవాడ రూరల్ మండల యువకుడు

## ప్రత్యేకంగా అభినందించిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన వంగపల్లి మల్లేశం భాగ్య దంపతుల కుమారుడు మణిసాయి మై భారత్ ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గెలుచుకున్న సందర్భంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 29వ తేదీన ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్నట్లు అయనకు వివరించారు ఈ సందర్భంగా అవార్డు గెలుచుకున్న సందర్భంగా విద్యార్థితో పాటు ప్రోత్సహించిన తల్లిదండ్రులను కూడా స్వీట్ తినిపించి ప్రత్యేకంగా అభినందించారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతం

## టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్త.

## రేవంత్ రెడ్డి ఆడపడుచులకు నాణ్యమైన చీరలు పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమం

నీలగిరి వార్త



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలియజేశారు. బతుకమ్మ పండుగా ప్రారంభోత్సవం సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఎంగిలి పూల బతుకమ్మ శు భాకాంక్షలు తెలిపారు. దేశంలో పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతం అన్నారు.

అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు అందరూ కలిసి ఆడే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించడంతో పాటుగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ ఆడపడుచులకు చేనేత అన్నలను ప్రోత్సహించడానికి అత్యంత నాణ్యమైన చీరలను మన తెలంగాణ ఆడపడుచులకు ఇవ్వడం గొప్ప విషయమని తెలియజేశాడు

# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు - కామారెడ్డి జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ప్రజలు శాంతియుత వాతావరణంలో దసరా, దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు. ప్రజలు ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకునేలా, పోలీసు బందోబస్తు/ నిఘా ఉండేలా ప్రతి మండప నిర్వాహకుడు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమాచారం ఆధారంగా పోలీసు శాఖ భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. మండపాల నిర్వాహకులు ఈ నియమనిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. మండపాల నిర్వాహకులకు సూచనలు ఇవే... 1. మండపాల పూర్తి బాధ్యత నిర్వహకులదే. 2. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి గా ఏర్పాటు చేయాలి. 3. నిర్దేశిత సమయానికి శోభాయాత్ర, విగ్రహ నిమజ్జనం పూర్తి చేయాలి. 4. మండపాలు ప్రజా రవాణా, ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలి. 5. మండపం స్థలానికి సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి. 6. మండప కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలి. 7. రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వాడకూడదు. డీజే లు పూర్తిగా నిషేధం. 8. 24 గంటల వాలంటీర్ హాజరుగా ఉండాలి. 9. భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయాలి 10. అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిని ఆర్పే సాధనాలు/నీటి బకెట్లు ఏర్పాటు చేయాలి. 11. మద్యం సేవించడం, పేకాట, అసభ్య నృత్యాలు, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు నిషేధం. 12. ప్రతి మండపంలో తనిఖీ పుస్తకం ఉంచాలి. 13. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనబడితే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి. 14. దీపాలను ఇసుక/బియ్యం పై ఉంచి అగ్ని ప్రమాదాలు నివారించాలి. 15. ఎలక్ట్రిఫికేషన్ నిపుణులతో చేయించుకోవాలి, షార్ట్ సర్క్యూట్‌లను నివారించాలి. 16. గాలి వల్ల అగ్ని ప్రమాదం జరగకుండా అలంకరణలో జాగ్రత్తలు తీసుకోవాలి. 17. విగ్రహాల రవాణాలో కరెంటు తీగలకు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మరాదు. సందేహాలు ఉంటే స్థానిక పోలీసులను లేదా డయల్ 100 ను సంప్రదించండి.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

## ఉద్యమనేత నిజాం వ్యతిరేక పోరాట యోధుడు చేనేత సహకారోద్యమనేత

## బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కొండా లక్ష్మణ్ బాపూజీ సబ్బండ వర్గాల ఆశాజ్యోతి స్వాతంత్ర్య సమరయోధులు మాజీ మంత్రివర్యులు 110 వర్ధంతి సందర్భంగా వారికి వేములవాడ బీసీ సాధికారిత సంఘం పక్షాన ఘనంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ నివాళులు అర్పించారు తెలంగాణ విమోచన ఉద్యమాల్లో కీలక పాత్రలు వహించి జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన,తెలంగాణ పక్షపాతి దివంగత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఉమ్మడి కరీంనగర్ బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు కొండా లక్ష్మణ్ బాపూజీ న్యాయవాది వృత్తిని చేపట్టి, ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించి గెలిపించేవారని, నిజాం నిరంకుశ పాలనపై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి తిరుగుబాటు చేసి,నిజాం ప్రభువుపై బాంబులు విసిరిన ధైర్యశాలి బాపూజీ అని నరేందర్ కొనియాడారు. కొంతకాలం అజ్ఞాతంలో గడిపాడని శాసన సబ్యులుగా ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ పలు శాఖలకు మంత్రిగా పనిచేశారని తెలంగాణ తొలిదశ ఉద్యమంకై మంత్రి పదవికి రాజీనామా చేశారని 1952లో తెలంగాణ కోసం ఢిల్లీలో దీక్ష చేపట్టారని తన ఆస్తులను నిబద్ధత కల్గిన రాజకీయ ఆదర్శ నేతగా గుర్తింపు పొందిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని నరేందర్ అన్నారు ఆయన మరణం వెనుకబడిన కులాలకు తెలంగాణకు తీరని లోటని నరేందర్ పేర్కొన్నారు




# గిరిజన బంజారాల రిజర్వేషన్ల 50 సంవత్సరాల స్వర్ణోత్సవం

## మాజీ ప్రధాని ఇందిరమ్మ విగ్రహానికి పుష్ప మహాలంకరణ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి

దేశ చరిత్రలో 1956 నుండి 1976 వరకు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన రిజర్వేషన్లు అందక 20 సంవత్సరాలు నష్టపోయి అన్యాయానికి దూరంగా గురైన తెలంగాణ బంజారా లంబాడి 108/1976 పార్లమెంటు చట్టం ద్వారా ఎస్టీలుగా గుర్తించి ఈ 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వారి అభివృద్ధి బాటలో వేసిన స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ కి పుష్పమాలను మరియు ఇందిరా గాంధీ కి బంజారా జ్యోతి వెలిగించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ బంజర నాయకులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు వివిధ సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు ప్రతి బంజారా బిడ్డలు ఇందారమ్మ గారు చేసిన రిజర్వేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు ప్రసాద్ ఐమాక్స్ దగ్గరలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఈరోజు ఆదివారం ఉదయం 11 గంటలకు ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బంజారా గాంధీ రవీంద్ర నాయక్ బంజారా భారత్ నేషనల్ బర్కింగ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ జగన్ నాయక్ బోలు నాయక్ తదితర పెద్దలు పాల్గొన్నారు.. బంజారా భారత్ సంగ రాష్ట్ర అధ్యక్షులు బంజారా ప్రేమ్ మాట్లాడుతూ బంజారా రిజర్వేషన్ 50 సంవత్సరాల శరణోత్సవం సభకు వచ్చిన వివిధ సంఘ నాయకులకు ధన్యవాదాలు చెప్పారు



# బతుకమ్మ పండుగ వచ్చేసింది

## - గ్రామీణ ప్రాంత మొదలుకొని పట్టణాల వరకు చిన్నారులు, మహిళలు ఆనందోత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు ఘనంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగ వచ్చేసింది. చిన్నారులు, మహిళలు ఆనందోత్సవంలో మునిగిపోయారు. మొదటి రోజు ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ఈ బతుకమ్మ ఉత్సవాలు ముగిస్తాయి. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలు పట్టణాల్లో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ కనిపిస్తుంది. ఇప్పటికే ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో. బాల బాలికలందరూ ఇళ్లల్లోకి చేరుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ సైతం అదే బాటలో కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగకు సిద్ధం అయ్యారు. మహాలయ అమావాస్య సందర్భంగా నేటి(ఆదివారం) నుంచి పల్లె పల్లెలో.. వాడ వాడలా తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆటాపాటలే కనిపించనున్నాయి. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఏకత్వస్ఫూర్తిని చాటేలా బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ ఈ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపుకుంటారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం. మొదటి రోజుఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆటపాటలతో రాష్ట్రమంత పండుగ వాతావరణం నెలకొననుంది.ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర వ్యాప్తంగా బతుకమ్మ పండుగకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

అన్ని చెరువుల వద్ద శుభ్రత కార్యక్రమాలు, దోమల నివారణ స్ప్రేలు, భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలు, వాలంటీర్లు, స్థానిక సంఘాల సహకారంతో ఈసారి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు..



# వట్టెంలా రూరల్ గ్రామల లో ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ వట్టేంలలో ఎంగిలిపూల బతుకమ్మ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మహిళలు భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చారు. ప్రధాన కూడలిలో బతుకమ్మలను చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ చిన్న పెద్ద ఉత్సాహంగా ఆడి పాడారు. అనంతరం చెరువు లో బతుకమ్మను నిమజ్జనం చేసి వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు.

# మెడికల్ కాలేజీపై వైసిపి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం, సెప్టెంబర్ 21 నీలగిరి వార్త: ప్రతినిధి**

మార్కాపురంలో జరుగుతున్న మెడికల్ కాలేజీ పనులపై వైసిపి నేతలు చేస్తున్న అర్థంలేని ప్రకటనలను తప్పుబడుతూ, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం రోజున, రాయవరం గ్రామంలో గల గవర్నమెంట్ మెడికల్ కాలేజీని ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలకు శాంక్షన్ ఇచ్చినా, కేవలం 16% పనులే చేసింది. మార్కాపురం కాలేజీలో 14.85 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణం జరగాల్సి ఉండగా, కేవలం 3.60 లక్షల చదరపు అడుగులు మాత్రమే పూర్తి చేశారు," అని విమర్శించారు.కాలేజీలో ఇప్పటికీబాయ్స్ హాస్టల్ పనులు 20% మాత్రమే పూర్తి,గర్ల్స్ హాస్టల్ 80% మాత్రమే పూర్తి,అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబ్స్ ఇంకా పూర్తి కాలేదని వెల్లడించారు. 2024లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కాలేజీని సందర్శించి, "ఇక్కడ తరగతులు ఎలాప్రారంభిస్తారు?" అని వ్యంగ్యంగా ప్రశ్నించిందని గుర్తు చేశారు. 13,000 కోట్ల రుణం తీసుకున్న వైసిపి ప్రభుత్వం, ఖర్చు చేసినది మాత్రం చూపలేకపోతోందని విమర్శిస్తూ"కళాశాల పూర్తి చేయాలంటే ఇంకా రూ. 350 కోట్లు అవసరం. త్వరలోనే ప్రైవేట్ భాగస్వామ్యంతో టెండర్లు పిలిచి, ఏడాదిలో తరగతులు ప్రారంభిస్తాం" అని తెలిపారు.

అలాగే వెలుగొండ ప్రాజెక్టుపైనా తీవ్ర విమర్శలు మానుకోవాలి" అంటూ వైసిపి నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.అదేవిదంగా ప్రాజెక్ట్ పురోగతిని గమనిస్తే2014కి ముందు: 39.14%, 2014%-2019: 16.16%,2019-%2024 (వైసిపి): కేవలం 2.06%, కానీ 2024%-%25 (టిడిపి) కూటమి ప్రభుత్వం 5.31% పనులు చేసారని ప్రజలు గమనించాలన్నారు. "ప్రాజెక్టును పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే మా సంకల్పం" అని పేర్కొన్నారు.మా ప్రాంతంలో మూడు లక్ష్యాలు పెట్టుకుని చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు.వెలుగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా సాధన,మెడికల్ కాలేజీ పూర్తిచేసి తరగతులు ప్రారంభం అనేవి ఈ మూడు లక్ష్యాలను త్వరలోనే చంద్రబాబు సహకారంతో సాధిస్తాం. మార్కాపురం అభివృద్ధికి ఇది మలుపు తిప్పే ఘట్టం అవుతుంది" అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ముందుగా గురుకుల పాఠశాల నుండి మెడికల్ కాలేజీ వరకు ఎన్డీఏ నాయకులతో ర్యాలీనిర్వహించడం జరిగింది.అయితే ప్రజలు మాత్రం ఈ విమర్శలు, ప్రతి విమర్శలు ఏమిటని ప్రతి ప్రభుత్వం అరకొర నిధులు కేటాయించి ఇదిగో ప్రాజెక్ట్ అదిగో ప్రాజెక్టు అని







కాలయాపన చేసి అరచేతిలో వైకుంఠం చూపిస్తూ పశ్చిమ ప్రాంత ప్రజలతో దోబూచులు ఆడుతున్నారని ప్రజలు ఇవి చూసి విసిగిపోయారని, ఈ ప్రభుత్వంలో కాకపోతే పశ్చిమ ప్రాంత ప్రజల అగ్రహానికి రాజకీయ నాయకులు కట్టడి చేయడం కష్టతరం అని బహిరంగంగా గుసగుసలు వినిపించాయి.

# మీ సెప్టిక్ ట్యాంక్ నిండినదా చింతించవద్దు ..!!!

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మీ సెప్టిక్ ట్యాంక్ నిండినదా ఇదేదో ప్రకటన అనుకునేరు బహుశా ...!!!, ఇళ్లలో సెప్టిక్ ట్యాంక్ నిండితే వాహనాన్ని పిలుస్తాం. వారు వ్యర్థాలను తీసుకెళ్లి వేరే ప్రాంతాల్లో విడిచిపెడతారు. అందుకు భిన్నంగా వాటిని ఇళ్ల వద్దే శుద్ధిచేసేలా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఓ మొబైల్ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చింది. పైలట్ ప్రాజెక్టు కింద దాన్ని విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు పంచాయతీకి ఆగస్టు 21న కేటాయించింది. ఇది అవసరం ఉన్న వాళ్ల ఇంటికే వెళ్లి సెప్టిక్ ట్యాంకులో మలమూత్రాలను వాహనంలోనే శుద్ధి చేస్తుంది. మొదట పోలిమర్ ట్యాంక్, కోనికల్ ట్యాంక్, సెంట్రీఫ్యూజ్, సాండ్, కార్బన్, మైక్రో, అల్ట్రా ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేసి, సబ్ మెర్సిబుల్ సీవేజ్ పంపు ద్వారా సెల్ఫ్ ప్రైమింగ్ పంపు, దాని తర్వాత క్లోరినేషన్ ప్రక్రియ ద్వారా వ్యర్థ జలాలను శుభ్రమైన నీటిగా మారుస్తుంది. అలా వచ్చిన నీటిని మొక్కలకు, లేదా కాలువలు, భూగర్భంలో ఎక్కడ కలిపినా దుర్వాసన రాకుండా, వ్యాధులు ప్రబలకుండా పర్యావరణ హితంగా ఉండేలా దీనిని రూపొందించారు. మల వ్యర్థాలన్నీ 0.02 మైక్రాన్ల పొడి రూపంలో మారి సెంట్రీఫ్యూజ్ బ్యాగ్ చేరుతాయి. ఈ యంత్రం గంటకు 6 వేల లీటర్ల వ్యర్థాలు శుభ్రం చేస్తుంది. ప్రస్తుతం అధికారులు దీనిని విజయవాడ కలెక్టరేట్ లో ఉంచి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

త్వరలో రామవరప్పాడు పంచాయతీ వాసులకు టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఆ నంబర్ కు ఫోన్ చేస్తే గ్రామస్థుల ఇళ్ల వద్దకే వెళ్లి రూ.500 ఫీజుతో సెప్టిక్ ట్యాంకు శుద్ధి చేస్తారు. ఇటువంటి వాహనం మన నగరానికి వస్తే ఎంత బావుండును.




# మెడికల్ కాలేజీపై రాజకీయాలు కాదు - ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యం కావాలి!

**మార్కాపురం, సెప్టెంబర్ 21 నీలగిరి వార్త : ప్రతినిధి**

పశ్చిమ ప్రాంత ప్రజల ఆరోగ్య హక్కు కోసం పోరాటాలు జరుగుతున్న వేళ, మార్కాపురం మెడికల్ కాలేజీపై రెండు ప్రధాన పార్టీల కార్యాచరణలు వార్తల్లో నిలిచాయి. ఒకవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో నిర్మితమైన మెడికల్ కాలేజీని ప్రైవేట్ చేతులకు అప్పగించవద్దని వాదిస్తుండగా, మరోవైపు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మీ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు నిధులు, బిల్లులు ఇవ్వని కారణంగా ఈ దుస్థితి ఏర్పడిందని, కాలేజీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి తరగతులు ప్రారంభిస్తామని హామీ ఇస్తోంది. సెప్టెంబర్ 18న, మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు నేతృత్వంలో వేలాదిమంది కార్యకర్తలు, స్థానికులు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటు భాగస్వామ్యానికి అప్పగించవద్దని డిమాండ్ చేశారు.పేదల ఆరోగ్యంతో ఆటలాడొద్దు, ప్రజల ప్రాణాలతో వ్యాపారం వద్దు" అనే నినాదాలతో మొదలైన ఈ ర్యాలీ, ప్రజల్లో చైతన్యం రేకెత్తించింది. సెప్టెంబర్ 21న, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో ఎన్డీఏ నేతలు మెడికల్ కాలేజీని సందర్శించారు. "గత ప్రభుత్వం కేవలం 16% పనులే చేసింది. ఇంకా రూ. 350 కోట్లు అవసరం. త్వరలో టెండర్లు పిలిచి ప్రైవేట్ భాగస్వామ్యంతో కాలేజీ పూర్తి చేసి తరగతులు ప్రారంభిస్తాం" అని ప్రకటించారు.అలాగే వెలుగొండ ప్రాజెక్టు పురోగతిపై కూడా వైఎస్సార్ సీపీని ఘాటుగా విమర్శించారు. ప్రజా స్పందన చూస్తే "ఇది మా ఆరోగ్య హక్కు రాజకీయ ప్రకటన"కాదని, రెండు పార్టీల విమర్శలు, ప్రతి విమర్శల మధ్య పశ్చిమ ప్రాంత ప్రజల విసుగు వెల్లువెత్తుతోంది. "ఏ ప్రభుత్వమైనా పూర్తిగా నిధులు కేటాయించి, కాలేజీని తక్షణం ప్రారంభించకపోతే, ప్రజా అగ్రహాన్ని ఎవరూ తట్టుకోలేరు" అనే అభిప్రాయం ప్రజల్లో చక్కెరిపడుతోంది అని తెలుస్తోంది.ప్రజల ప్రాణాలతో రాజకీయ ప్రయోజనాల కోసం ఆటలాడే రోజులు గడిచిపోయాయి. ప్రజలు ఇప్పుడు చైతన్యవంతులు. మెడికల్ కాలేజీ లాంటి ప్రాజెక్టులు విభేదాలకు కాదు సేవకు, సామాన్యుని ఆరోగ్యానికి నిదర్శనంగా నిలవాలి. రాజకీయాల కన్నా ముందుగా ప్రజల ఆరోగ్యం ముఖ్యం. ప్రభుత్వాలు మారవచ్చుకానీ ప్రజల ప్రాణాలు కాదు.







# అవోప ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు

**మార్కాపురం, సెప్టెంబర్ 21 నీలగిరి వార్త: ప్రతినిధి**

గాంధీ జయంతిని పురస్కరించుకొని, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి.ఈ పోటీలకు మార్కాపురం, తర్లపాడు మరియు పెద్దారవీడు మండలాల పరిధిలోని పాఠశాలల నుండి 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ విభాగం విద్యార్థులకు "స్వాతంత్ర ఉద్యమంలో గాంధీగారి పాత్ర" అనే అంశం ఇవ్వగా, సీనియర్ విభాగం విద్యార్థులకు "మహాత్మా గాంధీ గారి నాయకత్వంలో జరిగిన ఉద్యమాలు" అనే అంశంపై వ్యాసాలు రాయాలి.ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు చీదెళ్ళ లక్ష్మణరావు మాట్లాడుతూ, ఇలాంటి పోటీలు విద్యార్థులలో చక్కటి పోటీ భావనను పెంపొందించడమే కాకుండా, వారి విజ్ఞానాన్ని విస్తరించేందుకు తోడ్పడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అవోపా కార్యవర్గ సభ్యులు జివి సుబ్రహ్మణ్యం (సెక్రటరీ), పి.కోటిమోహన్ (ట్రెజరర్), సిహెచ్.వి. సుబ్బారావు (ఆర్గనైజింగ్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్. నాగేశ్వరరావు, వి. పిచ్చిరావు, సిహెచ్. సత్యనారాయణ, రవిశేఖర్, మౌలాలి విద్యార్థులను ఉద్దేశించి విలువైన మాటలు తెలియజేశారు.పోటీలను సజావుగా నిర్వహించేందుకు అవోపా సభ్యులు నాగేశ్వరరావు, రామసేకర్ శ్రీనివాసరావు, శివన్నారాయణ, లక్ష్మీనారాయణ, కృష్ణ, ఎం.శ్రీనివాసరావు, మహేష్, రామసుబ్బారావు,పూర్ణచంద్రరావు, శంకర్ తదితరులు ఇన్విజిలేటర్గా బాధ్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమం విద్యార్థులక? మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులు మరియు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.





# మన టాలెంట్ చూసి భయపడుతున్నట్టుంది.. హెచ్-1బి వీసా ఆర్డర్పై కేంద్ర మంత్రి

మొదటి త్రైమాసికంలో భారత్ వృద్ధి రేటు 7.8గా ఉందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుర్తుచేశారు. ఆర్థికవేత్తల అంచనాలను మించి ఇండియా వృద్ధి అప్రతిహతంగా సాగుతోందన్నారు. ఏదిఏమైనా భారత్ విజేతగా నిలవడం ఖాయమన్నారు. న్యూఢిల్లీ: హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ (%ూఱఎబంష్త్ర +శీఝశ్రీ%) సూటిగా స్పందించారు. 'మన ప్రతిభను చూసి కొందరు భయపడుతున్నట్టుంది' అని వ్యాఖ్యానించారు. ఏదిఏమైనా భారత్ విజేతగా నిలుస్తుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక వీడియో పోస్ట్ చేశారు.మొదటి త్రైమాసికంలో భారత్ వృద్ధి రేటు 7.8గా ఉందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. ఆర్థికవేత్తల అంచనాలను మించి ఇండియా వృద్ధి అప్రతిహతంగా సాగుతోందన్నారు. ఏదిఏమైనా భారత్ విజేతగా నిలవడం ఖాయమన్నారు. భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచం గుర్తించిందని, పలు దేశాలు మనతో స్వేచ్ఛా వాణిజ్యానికి ముందుకొస్తున్నాయని చెప్పారు. వాణిజ్యం పెంచుకుని, భారత్తో సంబంధాలు మెరుగుపరచుకోవాలని ఆయా దేశాలు కోరుకుంటున్నాయని అన్నారు. కొందరు మన ప్రతిభను చూసి కొంచెం భయపడుతున్నారని, దానికి కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఛలోక్తి విసిరారు.కాగా, భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు పీయూష్ గోయెల్ ఈనెల 22న అమెరికా వెళ్తున్నారు. దీనిపై అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ టీమ్ ఈనెల 16న ఢిల్లీలో చర్చలు జరిపారు. ఈ క్రమంలో పీయూష్ గోయల్ అమెరికా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# కశ్మీర్పై మళ్లీ విషం కక్కిన షెహబాజ్

కశ్మీర్ అంశం పరిష్కారమయ్యేంత వరకూ ఇరుదేశాల సంబంధాల్లో సాధారణ పరిస్థితి నెలకొనడం సాధ్యం కాదనీ, కశ్మీర్ ప్రజల రక్తం వృథా కారాదని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశం పరిష్కారం కాకుండా ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పవచ్చని ఎవరైనా నమ్మితే వాళ్లు 'ఫూల్స్ ప్యారడైజ్'లో విహరిస్తున్నట్టేనని పేర్కొన్నారు.

లండన్: పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ (%ూష్త్రవఝఓ ూష్త్రుతీఱట%) మరోసారి కశ్మీర్ (%ఖఱంష్త్రఎఱతీ%) అంశంపై విషం కక్కారు. కశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సాధారణ స్థితికి వస్తాయని అన్నారు. కశ్మీర్ సమస్యను గాజాలో పరిస్థితితో పోల్చే ప్రయత్నం చేశారు. లండన్లో ఓవర్సీస్ పాకిస్థాన్ కమ్యూనిటీని ఉద్దేశించి షెహబాజ్ మాట్లాడుతూ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇరుప్రాంతాల్లో శాంతి స్థాపనకు భారత్ చొరవ చూపాల్సి ఉంటుందని అన్నారు.'భారత్, పాక్ ఇరుగుపొరుగు దేశాలు. కలిసి మెలిసి జీవనం సాగించాల్సి ఉంటుంది. అయితే కశ్మీర్ అంశం పరిష్కారమయ్యేంత వరకూ ఇరుదేశాల సంబంధాల్లో సాధారణ పరిస్థితి నెలకొనడం సాధ్యం కాదు. కశ్మీర్ ప్రజల రక్తం వృథా కారాదు' అని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశం పరిష్కారం కాకుండా ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పవచ్చని ఎవరైనా నమ్మితే వాళ్లు 'ఫూల్స్ ప్యారడైజ్'లో విహరిస్తున్నట్టేనని పేర్కొన్నారు.

# దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేసిన

## - ప్రముఖ సేవాతత్పరులు ఎర్రం విజయ్ గుప్తా.

**నీలగిరి వార్త**

ప్రముఖ సేవ తత్పరులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన యువ నాయకుడు ఎర్రం విజయ్ గుప్తా దేవి నవరాత్రుల శుభాకాంక్షలు తెలంగాణ ప్రజలకు తెలియజేశారు. పరంజ్యోతి అమ్మవారి దివ్య ఆశీస్సులతో అందరు సుఖశాంతులతో ముందుకు సాగాలని తెలియజేశారు.



# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు అండ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి కొవ్వూరు పట్టణం, దొమ్మేరు, పసివేదల, మద్దూరు, సీతంపేట, కాపవరం, అరికరేవుల గ్రామాలకు చెందిన 17 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన రూ. 13,95, 986/- విలువ గల చెక్కులు లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందని ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి,సూరపనేని చిన్ని,సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్, గారపాటి రామకృష్ణ, నాయుడు వీర్రాజు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనమక జయరాజు కెవికె రంగారావు కూటమి నాయకులు పాల్గొన్నారు



# 40వ డివిజన్లో వైభవంగా బతుకమ్మ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని 40 వ డివిజన్ లో ఆదివారం బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మహిళలు వందల సంఖ్యలో పాల్గొని ఆడి పాడి సంబరాలు జరుపుకున్నారు. ఈ ఈ వేడుకలకు కావాల్సిన ఏర్పాట్లను స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి అధికారుల సహకారంతో ఏర్పాటు చేశారు.



# ఈ అవమానకర సంఘటనకు బాధ్యులెవరు

## పెండింగ్ బిల్లులు చెల్లించలేదని కాళోజీ కళాక్షేత్రానికి తాళం వేసిన కాంట్రాక్టర్.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిన ఈ సంఘటన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం హనుమకొండ లోని కాళోజి కళాక్షేత్రానికి రూ.4 కోట్ల బిల్లులు ఇవ్వడం లేదని హన్మకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రానికి తాళం వేసిన కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డి.ఏడాది క్రితం కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.నేటి నుండి రెండు రోజుల పాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సహ హాజరుకానున్న పలువురు మంత్రులు కార్యక్రమం కోసం వెళ్లగా, తాళం వేసి ఉండడంతో ఖంగుతిన్న అధికారులు కార్యక్రమాలు జరగకుండా తాళం వేసినందుకు కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు.

